# కేయూ పాలకమండలిలో పైరవీకారులు!

- గతంలో కాంగ్రెస్ హయాంలో అక్రమంగా 31 మంది నియామకం
- కోర్టు ఆదేశాలున్నా తొలగించని వైనం
- లబ్ధి పొందేందుకే ఈసీ సభ్యులుగా నియామకం?

### ప్రభుత్వమే నియమించింది..



ప్రభుత్వం ఈసీ సభ్యుల కోసం ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలు అడగలేదు. ఎందుకంటే అప్పటి వీసీ రమేశ్ పంపించిన ప్రతిపాదనలను పక్కనపెట్టారు. సాధారణంగా ఈసీ సభ్యుల నియామకానికి ఆయా యూనివర్సిటీలో వీసీల నుంచి లిస్ట్ ప్రభుత్వం అడిగి తెప్పించుకొని వాటి ఆధారంగా సభ్యులను నియమిస్తుంది. ఈ సారి మాత్రం మా దగ్గరి నుంచి ఎలాంటి లిస్ట్ తెప్పించుకోకుండానే ప్రభుత్వం పాలకమండలి సభ్యులను నియమించింది.

– ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డి, కేయూ రిజిస్ట్రార్



హనుమకొండ చౌరస్తా, జూలై 9 : కాకతీయ యూనివర్సిటీ ఈసీ నియామకాల్లో పైరవీలు జోరుగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్సిటీ పాలకమండలి సభ్యుల నియామకానికి సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాలక మండలిలో సభ్యుల నియామకం మీద వివాదం చెలరేగుతోంది.

***ఖమ్మం, ఆదిలాబాద్ వారికి దక్కని అవకాశం..***

పాలక మండలి నియామకంలో యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఒకరు, ఒక సీనియర్ ప్రొఫెసర్, అనుబంధ కాలేజీల నుంచి ఒక ప్రిన్సిపాల్, యూనివర్సిటీ నుంచి ఒక టీచర్, అనుబంధ కాలేజీల నుంచి ఒక టీచర్, సామాజిక స్పృహ కలిగిన లేదా ఎమినెంట్ వ్యక్తుల కోటాలో నలుగురికి అవకాశం ఉంటుంది. సాధారణంగా ఈసీ సభ్యులను నియమించే సమయంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని జిల్లాల్లో నుంచి ప్రాతినిధ్యం ఉండేలా చూస్తారు. కానీ, ఈ సారి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి ఎలాంటి ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసీ నియామకంపై విమర్శలు వస్తున్నాయి. కాగా, కేయూ పరిధిలో వరంగల్ తర్వాత ఖమ్మంలో కాలేజీలు ఎక్కువగా ఉన్నాయి. అయినా ఎలాంటి ప్రాతినిధ్యం లేని కారణంగా ఆ జిల్లాకు చెందిన మంత్రులు ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి మాట్లాడినట్లు తెలుస్తోంది. పాలకమండలిలో అవకాశం కల్పించకపోవడంపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ఈసీ జీవోను రద్దు చేసి, ఖమ్మం నుంచి గతంలో వలే పెట్టాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

***ఈసీతో లబ్ధిపొందేందుకేనా..?***

ఈసీలో చేరి లబ్ధిపొందేందుకే కొందరు పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2009 నోటిఫికేషన్ ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేయూలో వివిధ విభాగాల్లో 31 మందిని అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమించింది. ఇందులో అవకతవకలు జరిగాయని డాక్టర్ వినతారెడ్డి 2010లోనే హైకోర్టును ఆశ్రయించగా అవి అక్రమమని కోర్టు తేల్చిచెప్పింది. సుప్రీం కోర్టు సూచన మేరకు 2019లో కేయూ పూర్తి పాలకమండలి అవకతవకలకు బయట పెట్టి నియామకాలను తొలగించాలని తీర్మానం చేసింది. అప్పటి నుంచి వారికి ప్రమోషన్లు కూడా ఇవ్వలేదు. కేవలం జువాలజీ విభాగంలో ఇద్దరిని మాత్రం గత వీసీ రమేశ్ పట్టుబట్టి తొలగించినట్లు తెలుస్తోంది. మిగిలిన వారిని కూడా తొలగించాలని హైకోర్టు చెప్పినా కూడా తొలగించకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద కేసు నమోదైంది. దీంతో ప్రస్తుత ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ కూడా హైకోర్టుకు హాజరుకాక తప్పలేదు. అయితే, ఈ కేసు నుంచి బయటపడడానికి తామే ఈసీ మెంబర్లుగా ఉంటే బాగుంటుందని కొందరు టీచర్లు పైరవీలు చేసుకున్నారని తెలుస్తోంది.

***ఆ ముగ్గురి నియామకంపై విస్మయం***

లా కాలేజీ ప్రిన్సిపాల్ కోటాలో సభ్యుడిగా నియామకమైన డాక్టర్ ఎన్ సుదర్శన్, క్యాంపస్‌లోని ఐటీ విభాగానికి చెందిన డాక్టర్ బొద్దిరెడ్డి రమ తమ బయోడేటాలను సంబంధిత రాజకీయ నాయకుల ద్వారా ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. అంతేకాకుండా కేయూలో కాంట్రాక్టు అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ చిర్ర రాజు కూడా తన సామాజిక వర్గానికి చెందిన నాయకులతో ప్రిన్సిపల్ సెక్రటరీకి పైరవీ చేసుకున్నట్లు తెలిసింది. అతడిని ఎమ్మినెంట్ కోటాలో సభ్యుడిగా నియమించడం కేయూ ఉద్యోగులందరినీ విస్మయానికి గురి చేసింది. పూర్తిగా పైరవీలతో నియామకమైన వీరు విశ్వవిద్యాలయానికి సంబంధించిన అనేక పాలసీ నిర్ణయాలు ఎలా చేస్తారనే విమర్శలు వస్తున్నాయి.

***ఎమ్మెల్యేను కలిసిన ఈసీ మెంబర్***

ఇదిలా ఉండగా సీనియర్ ప్రొఫెసర్ కోటాలో సభ్యుడిగా ఎన్నికైన ప్రొఫెసర్ సురేశ్‌లాల్ ఇటీవల పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి సన్మానించడం విమర్శలకు దారి తీసింది. విద్యా వ్యవస్థ రాజకీయ నాయకుల చేతుల్లో పెట్టకుండా కాపాడాలని అందరూ కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని డాక్టర్ వినతారెడ్డి కలిసి ఈసీ నియామకానికి సంబంధించిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈసీ సభ్యుల నియామకం దొంగ చేతికి తాళాలు ఇచ్చి దోచుకోండి అన్నట్లు ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కేయూకు నిధులు విడుదల

హనుమకొండ చౌరస్తా, జూలై 9 : కాకతీయ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం మంగళవారం రూ.35కోట్ల నిధులు విడుదల చేసింది. 2020లో కేయూకు కేంద్ర ప్రభుత్వ 'రాష్ట్రీయ ఉచ్చితర్ శిక్షా అభియాన్(రుసా), రాష్ట్ర ప్రభుత్వం తరుపున 60:40 నిష్పత్తిలో రూ.50 కోట్లు మంజూరు చేశారు. ఇందులో గతంలో రూ.15కోట్లు విశ్వవిద్యాలయంలోని కే-హబ్ భవన నిర్మాణం, వసతుల కోసం విడుదల చేశారు. ప్రస్తుతం మిగతా రూ.35 కోట్లు పరిశోధన ప్రాజెక్టల నిమిత్తం విడుదల చేస్తూ ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రుసా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బుర్రా వెంకటేశం, రుసా రాష్ట్ర ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య జోసెఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధుల్లో ఐదు పరిశోధనా కేంద్రాలకు రూ.23 కోట్లు, మిగిలిన రూ.12 కోట్లు వివిధ విభాగాల ప్రొఫెసర్లు వ్యక్తిగత ప్రాజెక్ట్‌ల కోసం కేటాయించారు. ప్రాజెక్టుల్లో పరికరాల కొనుగోలు, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, వివిధ రకాల పరిశోధనల నిమిత్తం వీటిని ఉపయోగించనున్నారు. కాగా, నిధుల విడుదలపై ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ సంతోషం వ్యక్తం చేశారు. నాణ్యమైన పరిశోధనతో, సమయపాలన పాటిస్తూ ప్రాజెక్ట్‌లు పూర్తి చేసి, విశ్వవిద్యాలయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. జాతీయ, అంతర్జాతీయస్థాయి సంస్థలతో భాగస్వామ్యం, ఒప్పందాలు కొనసాగించి, పరిశోధనలు చేయాలన్నారు.

*తల్లిదండ్రుల గొడవ వారి ముగ్గురు పిల్లలను అనాథలను చేసింది. క్షణికావేశంలో భార్యను కడతేర్చి భర్త ఆత్మహత్య చేసుకొని ఆ చిన్నారులకు అంతులేని విషాదం మిగిల్చారు. అంధుడైన కుమారుడు, గుండెకు రంధ్రంతో బాధపడుతున్న కూతురితో పాటు మరో చిన్నారి భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించకుండా దిక్కులేని వారిని చేశారు. విగతజీవులుగా పడి ఉన్న అమ్మానాన్నలను చూసి కూతుళ్లు ఇద్దరు ఏడుస్తుంటే కండ్లు లేని కుమారుడు ఏం జరిగిందో తెలియక బిక్కుబిక్కుమంటున్న దృశ్యం అక్కడున్న వారికి కన్నీళ్లు పెట్టించింది. విషాదం నింపిన ఈ సంఘటన వరంగల్‌లోని చెన్నారెడ్డికాలనీలో మంగళవారం జరిగింది. –కాశీబుగ్గ, జూలై 9*

## మేమేం చేశాం నేరం..!

- పిల్లలను ఒంటరి చేసిన తల్లిదండ్రుల గొడవ
- క్షణికావేశంలో భార్యను కడతేర్చి, భర్త ఆత్మహత్య
- అనాథలైన ముగ్గురు చిన్నారులు
- వారిలో ఒకరు అంధుడు, ఒకరి గుండెకు రంధ్రం
- ఈ కష్టం ఎవరికీ రావొద్దని స్థానికుల కన్నీటిపర్యంతం
- వరంగల్ చెన్నారెడ్డికాలనీలో విషాదం



అనాథలైన చిన్నారులు



చేరాలు, స్వప్న(ఫైల్)

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంద చేరాలు(45), స్వప్న(42) దంపతులకు అంధుడైన కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. చేరాలు మేస్త్రీ పనిచేస్తుండగా, స్వప్న బట్టల షాపులో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తోంది. పిల్లలను స్వప్న తల్లి గారి ఇంటికి కరీమాబాద్‌కు పంపించారు. సోమవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవలు జరగగా, చేరాలు స్వప్నను రోకలిబండతో తలపై కొట్టగా తీవ్ర గాయాలతో మృతి చెందింది. మంగళవారం ఉదయం చేరాలు పురుగుల మందు ఇంటికి తెచ్చుకొని తాగి మృతి చెందాడు. ఉదయం 11 గంటల సమయంలో పిల్లలను బంధువులు తీసుకురాగా ఇంటికి గొల్లెం పెట్టి ఉంది. పక్క నుంచి తలుపులు తీసి చూడగా వారు విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే ఇంటి పక్కవారిని పిలువగా పోలీసులకు సమాచారం అందించారు. వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. క్లూస్ టీం మృతుల దగ్గరి నుంచి నమూనాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను వరంగల్ ఎంజీఎం దవాఖానలోని మార్చురీకి తరలించారు. కాగా, తల్లిదండ్రులు మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. పిల్లలు తల్లిదండ్రుల మృతదేహాలను చూసి ఏడుస్తుంటే స్థానికులు, బంధువులు వారిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. వీరి కుమారుడు అంధుడు, మరో చిన్న పాపకు గుండెకు రంధ్రం ఉందని, అనాథలుగా మారారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. దీంతో పోలీసులతోపాటు స్థానికులు వారికి తోచినంత ఆర్థిక సాయం అందించారు.

## హాస్టల్‌లో చదువుకోలేక విద్యార్థిని ఆత్మహత్య



రితీష(ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 9: హాస్టల్‌లో ఉండి చదువుకోనంటూ విద్యార్థిని గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నమిలిగొండ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెద్దపూంఢ్రు స్వాతి, శ్రీనివాస్‌రెడ్డిల కుమార్తె రితీష(అమ్ములు) (16) పదోతరగతి పూర్తి కాగా, ఇంటర్మీడియెట్ కోసం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కేజీబీవీలో చేర్పించారు. కాగా కొన్ని రోజులు హాస్టల్‌లో ఉన్న రితీష తల్లిదండ్రులకు ఫోన్‌చేసి ఇక్కడ ఉండలేనని, తనను ఇంటికి తీసుకుపోవాలంటూ ఏడుస్తూ చెప్పింది. దీంతో ఆమెను ఇంటికి తీసుకువచ్చారు. ఈ నెల 7న హాస్టల్‌కు వెళ్లి చదువుకోవాలని తల్లిదండ్రులు కోరడంతో ఎలాగైనా పంపిస్తారనే బెంగతో తమ వ్యవసాయ పొలం వద్ద గడ్డి మందు తాగింది. దీంతో తల్లిదండ్రులు 108 ద్వారా వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కుమార్, రంజిత్, హరికృష్ణ, మోటం ప్రభాకర్ ఉన్నారు.

## అప్పుల బాధతో మహిళా కౌలు రైతు..

భీమదేవరపల్లి, జూలై 9: అప్పులు చెల్లించలేమని దిగులు చెంది మహిళా కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వంగర గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏలూరి శ్రీనివాస్‌రెడ్డి, అతని భార్య సునీత(40)లకు ఎలాంటి వ్యవసాయ భూమి లేదు. కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసి జీవనోపాధి పొందుతున్నారు. వీరికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కాగా కూతురు పెళ్లి, ఇతర వ్యవసాయ పనుల కోసం రూ. 15 లక్షలు అప్పు అయింది. చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. చివరకు ఉన్న ఇంటిని సైతం అమ్మకానికి పెట్టారు. ఇల్లు అమ్మినప్పటికీ అప్పులు తీర్చలేమని గ్రహించిన సునీత వంట గదిలో విషగుళికలు మింగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్లతో డీఐజీ సమీక్ష

హనుమకొండ, జూలై 9 : భూముల మార్కెట్ విలువ సవరణ నేపథ్యంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ ఎం సుభాషిణి, జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవితో కలిసి వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని సబ్ రిజిస్ట్రార్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లో సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో భూముల మార్కెట్ విలువల సవరణపై సమావేశం జరిగిన సందర్భంగా మంత్రి పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో డీఐజీ హనుమకొండ రామకృష్ణ కాలనీలోని తన కార్యాలయంలో సమావేశం నిర్వహించి, సబ్ రిజిస్ట్రార్లకు భూముల మార్కెట్ విలువల మార్పుపై దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం.

## నేడు ఎక్సైజ్ వాహనాల వేలం

'నమస్తే తెలంగాణ'కు స్పందన

ఏటూరునాగారం, జూలై 9 : వాహనాల వేలంపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించారు. 'పట్టుకున్న వాహనాలకు వేలం ఎప్పుడో' అనే శీర్షిక 'నమస్తే తెలంగాణ'లో ఇటీవల కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ నెల 10న కొన్ని వాహనాలను వేలం పాట నిర్వహించేందుకు ప్రకటన విడుదల చేశా రు. ఎనిమిది బైక్‌లు, మూడు ఆటోలు, ఒక టాటా మ్యాజిక్, ఒక అశోక్ లేలాండ్ ట్రక్‌ను వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణయించిన వాహన ధరలో 50 శాతం డిపాజిట్ చేసి, వేలంలో పాల్గొనాలన్నారు. ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

---

रजिस्ट्री सं. डी.एल.- 33004/99 | రిజిస్టర్ నం. డి.ఎల్ -33004/99

**भारत का राजपत्र**

**భారత రాజపత్రం**

सी.जी.-डी.एल.-अ.-15062024-254732
సిజి–డిఎల్–ఇ 15062024-254732
असाधारण
విశేష పత్రం
भाग II—खण्ड 3—उप-खण्ड (ii)
పార్ట్ II – సెక్షన్ 3 – సబ్ సెక్షన్ (ii)
प्राधिकार से प्रकाशित
అధికారిక ప్రకటన

सं. 2175] नई दिल्ली, बृहस्पतिवार, जून 13, 2024/ज्येष्ठ 23, 1946
నం. 2175) న్యూ ఢిల్లీ, గురువారం, జూన్ 13, 2024/జ్యేష్ఠ 23, 1946

**రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ**

**ప్రకటన**

**న్యూ ఢిల్లీ, 13 జూన్, 2024**

**S.O.2282(E)**–జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3Aలోని సబ్–సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగానిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో (నిజామాబాద్ రోడ్డు, కోరుట్ల, తెలంగాణ–505326) తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 69.300 నుండి కి.మీ. 86.040 వరకు భూమి విస్తరణలో ఎన్‌హెచ్ 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్లు/ ఫోర్ లేనింగ్ మొ.వి) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్ధము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

పేర్కొన్న భూమిపై ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు సదరు చట్టంలోని సెక్షన్ 3సిలోని సబ్–సెక్షన్(1) క్రింద పైన తెలిపిన ఉద్దేశానికి సదరు భూమి వినియోగానికి అభ్యంతరాన్ని తెలపవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా **రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ మరియు భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) NHAI,** కోరుట్ల జగిత్యాల జిల్లా, తెలంగాణ వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్–సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా వుంటుంది. ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

**షెడ్యూల్**

**తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 55 నుండి కి.మీ. 69.25 వరకు (RJX9+Q73 నిజామాబాద్ రోడ్డు, ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్, మెట్‌పల్లి, తెలంగాణ–505325) భూమి విస్తీర్ణముతో ఎన్‌హెచ్–63లో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.**

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి


**జిల్లా: జగిత్యాల** | **[F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A2]**

**పబ్లికేషన్ తేది: 13-06-2024** | **అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ**

https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showfile.cshtml?TAB=bGFfVGhyZWVBX2ZpbGVz&fk=bm90aWZpY2F0aW9uX2lk&fkid=Njg1MjE=&EncHid=964555177

**రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,**
**మరియు సమర్థ ప్రాధికారి భూ సేకరణ, (CALA), NHAI, కోరుట్ల (ఎన్‌హెచ్–63)**


ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




**సుదర్శన్** 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం
సాయిరంగ70 ఎంఎం ఎ/సి - మియాపూర్

ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | ఎర్రమంజిల్ (4DX తెలుగు) | లక్ష్మీనరసింహ - మియాపూర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | పివిఆర్ - మూసారంబాగ్ | ఐనాక్స్ - బంజారాహిల్స్
ఎంక్యూబ్ - అత్తాపూర్ | ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఏషియన్‌రాధిక - కాప్రా | ఐకాన్ - హైటెక్ సిటీ | ఎం.పి.మాల్ - కాచిగూడ
జెపి ఎ/సి - చందానగర్ | ATRIUM మాల్ -గచ్చిబౌలి | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
షా కాంప్లెక్స్ - చింతల్ | ఎస్‌2 ఎ/సి - మల్లాపూర్ | అశోక ఎ/సి - వై.జంక్షన్
సినీమార్ట్ - ఆర్.సి.పురం | లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎంఆర్ - మౌలాలి
ఎం.జె.ఆర్ - నారపల్లి | CCPL - మల్కాజ్‌గిరి | ప్లాటినమ్ - అమీర్‌పేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
ఆర్.కె - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | స్కైమాల్ - సనత్‌నగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సుధ ఎ/సి - శాలిబండ | సినీ స్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | టివోలి ఎ/సి - సికింద్రాబాద్
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి (4DX తెలుగు) | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
గలేరియా - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - చందానగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | జిపిఆర్ - కూకట్‌పల్లి

అంజలి 70 ఎంఎం ఏ/సి- సికింద్రాబాద్ | వివిఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఏ/సి- చిలకలగూడ
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీలక్ష్మి కళామందిర్ 70 ఎంఎం ఏ/సి- అల్వాల్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీప్రేమ 70 ఎంఎం ఏ/సి- తుక్కుగూడ
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ | తాళ్కూరి 70 ఎంఎం ఏ/సి- ఇసిఐఎల్
విజేత 70 ఎంఎం ఏ/సి- బోరబండ | శ్రీకృష్ణ 70 ఎంఎం ఏ/సి- అలియాబాద్
సాయిరాం 70 ఎంఎం ఏ/సి- మల్కాజిగిరి | శివరంజిని 70 ఎంఎం ఏ/సి- ఇస్నాపూర్
ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి- అత్తాపూర్ | వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- తూప్రాన్
సంగీత 70 ఎంఎం ఏ/సి- ఆర్.సి.పురం | వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- గుమ్మడిదల
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి- మూసాపేట | సంతోష్ 70 ఎంఎం ఏ/సి- ఇబ్రహీంపట్నం
శివశక్తి 70 ఎంఎం ఏ/సి- కాప్రా

హిందీ వెర్షన్

లక్ష్మి 70 ఎంఎం ఏ/సి- కర్మన్‌ఘాట్ | ముక్తా ఎ2 రామకృష్ణ 35 ఎంఎం ఏ/సి-అబిడ్స్
సూపర్ 70 ఎంఎం ఏ/సి- బాలాపూర్ | పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | అపర్ణ సినిమాస్-నల్లగండ్ల


తమిళ్ వెర్షన్

సంపూర్ణ 70 ఎంఎం ఏ/సి- వనస్థలిపురం | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
సన్సేషన్‌సన్‌షైన్- ఖైరతాబాద్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
స్వప్న 70 ఎంఎం ఏ/సి- కాటేదాన్ | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
సాయిపూజ 70 ఎంఎం ఏ/సి- సూరారం | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
రంగ 70 ఎంఎం ఏ/సి- జీడిమెట్ల | నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఏ/సి- మాదాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి
లక్ష్మీకళా -మూసాపేట్ | ఏషియన్‌రాధిక - కాప్రా

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి : సింగిల్ స్క్రీన్స్: 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్: 295/- 350/-

UNANIMOUS EPIC BLOCKBUSTER




**సంధ్య** 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15

మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ప్రశాంత్ - సికింద్రాబాద్ | BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్ | శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,2.30,6.15,9.20,9.30 | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ
సాయిరంగ - మియాపూర్ | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
విజేత ఎ/సి - బోరబండ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
వైజయంతి - నాచారం | MRR సాయిరాం - పోచంపల్లి
సూపర్ ఎ/సి - బాలాపూర్ | రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
అలంకార్ - లంగర్‌హౌస్ | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
సాయిపూజ ఎ/సి - సూరారం | శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్
భుజంగ ఎ/సి - జీడిమెట్ల | వెంకటసాయి ఎ/సి - కీసర
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ | రాఘవేంద్ర - బీబీనగర్
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | VLS శ్రీదేవి - చిలకలగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల

సెన్సేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ)11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్

కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్ తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | సంగీత - ఆర్.సి.పురం
జగదాంబ - ఘట్‌కేసర్ | ఈశ్వర్ - అత్తాపూర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి | నర్తకి 70 ఎ/సి - అల్వాల్

ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి) 10.30 (హిందీ 2డి) 12.05, 7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00
ఎఎఎ - అమీర్‌పేట్ 9.45,11.30 12.05,3.00,3.20,3.35,6.307.10,10.15,10.40 (హిందీ 2D) 11.25, 2.55, 6.35,10.05 (తెలుగు 3D) 1.20,6.50,10.20
సినీప్లానెట్ - కొంపల్లి 10.05 10.20,12.10,12.20,3.40,4.10, 7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.50,10.40 (తెలుగు 3D) 10.25
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,11.15,2.00,6.00,6.15 9.00,9.15 (తెలుగు 3D) 6.15
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.05,10.20,12.10,12.10,3.40 4.10,7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.30,10.40 (తెలుగు 3D) 10.30,10.20PM
రాధిక - కాప్రా 10.20,12.15 12.45,3.30,3.40,7.00,7.30,10.30 (తెలుగు 3D) 3.40,7.15,10.45
జెపి - చందానగర్ 10.10,10.20 12.40,1.00,3.35,3.50,4.00,6.50,7.00 7.20,10.10,10.35,10.45(తెలుగు

GLOBAL CINEMAS LLP